# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

| గురువారం | 19 ఫిబ్రవరి, 2026 | పేజీలు :08 |
| --- | --- | --- |


## మాదకద్రవ్యాల నిర్మూలన
# సమష్టి బాధ్యత

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్ :** మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అధికారులతో పాటు ఉపాధ్యాయులు, యువత, తల్లిదండ్రులు సమిష్టిగా మత్తు పదార్థాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లో అమ్మకాలను పరిశీలించాలని డ్రగ్ ఇన్స్పెక్టర్‌ను ఆదేశించారు. వైద్యుల చీటీ లేకుండా మత్తు కలిగించే మందులు విక్రయిస్తే

# భవిత కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**ప్రజా-పక్షం/-ఆర్మూర్ :** పట్టణంలోని బుధవారం భవిత కేంద్రంను తనిఖీ చేసి నిర్వహణ తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. చిన్నారులను కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి కరచలనం చేస్తూ వారికి చాక్లెట్లు పంచిపెట్టారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారిని గాయపర్చే పదునైన వస్తువులు వంటివి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. యాక్టివిటీ రూమ్, థెరపీ రూమ్, టాయిలెట్స్ ఆఫీస్ గదితో పాటు భవిత కేంద్రంలో అందుబాటులోని సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నందిపేట్ మండల కేంద్రంలో నిర్మాణమవుతున్న భవిత సెంటర్‌ను సందర్శించారు. పనులను వేగంగా నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. చిన్నారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ర్యాంపు తరువాయి 2లో





పోలీసులు పట్టుకున్న ఇసుక లారీ (ఫైల్ ఫోటో)

# అడ్డగోలుగా లారీలలో ఇసుకను దాటించేస్తున్నారు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రోజురోజుకు ఇసుక మాఫియా కొత్త పుంతలు తొక్కుతూ అడ్డగోలుగా ఇసుకను లారీలలో లోడు చేస్తూ సరిహద్దులు దాటించేస్తున్నారు. మండల వ్యాప్తంగా గోదావరి నది వాగులు వంకలలో నిల్వ ఉన్న ఇసుక నిలువలపై కన్నేసిన అక్రమ ఇసుక మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తోడేస్తూ ఏకంగా లారీలలోనే లోడ్ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా లారీలలో ఇసుక తరలిస్తున్న అక్రమ వ్యాపారులకు సంబంధిత ప్రధాన శాఖల్లో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది, సహకరిస్తుండడంతో వీరి దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇసుక మాఫియా ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి మండల స్థాయి అధికారుల కదలికలపై ఎప్పటికప్పుడు ఇసుక మాఫియాకు సమాచారం చేరవేస్తున్నారు. అధికారులు పట్టుకోవడానికి ఇలా వెళ్తున్నారో లేదో అలా సమాచారం చేరవేయడంతో ఇసుకమాఫియ క్షణాల్లోనే తట్టా బుట్ట సర్దేసుకుంటున్నారు. వడ్డించే వాడే మనవాడైతే ఏది తిన్న పరమాన్నమైనట్టు కొందరు సిబ్బంది ఇసుక మాఫియాకు సహకారం అందించడంతో వీరి అక్రమ దందాను అడ్డుకున్న వారే కరువయ్యారు. ఇటీవలే నూతనంగా మండలానికి వచ్చిన ఎస్ఐ అనిల్ చాకచక్యంగా వ్యవహరించి రాత్రివేళ అక్రమంగా తరలిస్తున్న లారీని పట్టుకోవడమే మండలంలో నడుస్తున్న ఇసుక అక్రమ వ్యాపారానికి నిదర్శనంగా నిలిచింది. ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి ఇసుక మాఫియాతో చేతులు కలిపి గుట్టుచప్పుడు కాకుండా సమాచారం చేరవేస్తున్న సిబ్బందిపై దృష్టి పెట్టి వేటు వేస్తే తప్ప మండలంలో లారీలలో ఇసుక అక్రమ రవాణా ఆగేలా లేదు.

## ప్రైవేట్ ఆసుపత్రుల
# పనితీరుపై నిరంతరం నిఘా

జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత




**ప్రజాపక్షం/నస్పూర్ :** జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని ఖచ్చితంగా పాటించాలని, వాటి పనితీరుపై నిరంతరం నిఘా ఉంటుందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత స్పష్టం చేశారు. బుధవారం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీలు, అవగాహన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని, ప్రజలకు వైద్య సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడానికి గెజిటెడ్ తరువాయి 2లో

## యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్
# తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



సమాచార హక్కు చట్టం అమలులో వైఫల్యాలను పరిష్కరించాలని ఆర్టీఐ ఫోరం వినతి

## భవిత కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

వంటి వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్‌కలెక్టర అభిగ్యాన్ మాల్వియ, డీఈఓ అశోక్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు రవి, ఉదయ్ కిరణ్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ శివాజీ, ఎంఈఓ రాజాగంగారాం, ఆర్ఐ ప్రమోద్ ఉన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరుపై నిరంతరం నిఘా

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యల వంటి సామాజిక అరిష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యారోగ్య శాఖలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియతో పాటు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైద్య సేవలు అందించేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిహెచ్‌వోలు నాందేవ్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, లింగారెడ్డి, శ్రీనివాస్, కాంతారావు, పద్మ, సుమన్, జిల్లాలోని గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డికి బిఆర్ఎస్ సన్మానం



**ప్రజాపక్షం/చొప్పదండి :** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి 7వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన కొత్త సుమలత గంగారెడ్డిని బుధవారం ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంగా పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాచర్ల సౌజన్య, వినయ్ కుమార్, నలుమాచు రామకృష్ణ, కొత్తూరి మహేష్, యండి అజ్జు, మంద నర్సయ్య, లోక రాజేశ్వర్ రెడ్డి, వెల్మ నాగిరెడ్డి, సీపెల్లి గంగయ్య, యండి జహీరొద్దీన్, కొక్కుల రామ్మోహన్, గుండేటి రాజా రమేష్, బీసవేని రాజశేఖర్ గౌడ్, ముద్దం కుమార్, చొక్కల్ల తిరుపతి, బైర కన్నా, సత్తు నర్సయ్య, చంద్రయ్య, పట్టణ ప్రజలున్నారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, సేవా అధ్యక్షురాలు తిరుమల మధుసూదన్ అన్నారు. బుధవారం రత్నాపూర్ గ్రామంలో జ్యూట్ బ్యాగ్ శిక్షణా తరగతులను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, సేవా అధ్యక్షురాలు తిరుమల మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం సింగరేణి సేవా సమితి ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసమే జ్యూట్ బ్యాగుల తయారీ అని, కావున ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని అన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ, సినియర్ పర్సనల్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి అరుణ, సేవా సభ్యులు, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేయండి



### మేయర్‌కు బిజెపి మైనార్టీ మోర్చా నేతల వినతి

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** రాబోయే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతూ బుధవారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు బిజెపిమ మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ బషీరుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సిద్దిక్‌లు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్‌లోని మసీద్ పరిసర ప్రాంతాలు, మైనార్టీ వార్డుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. రమజాన్ సందర్భంగా మసీద్‌ల వద్ద సరైన వీధి దీపాలు, పరిశుభ్రత, ఇఫ్తార్ అనంతరం చెత్త తొలగింపు, తగినంత నీటి సరఫరా, సేహరీ సమయాల్లో హోటళ్లను ఆలస్యంగా నిర్వహించేందుకు అనుమతి, తరావీహ్ నమాజ్ సమయంలో అవసరమైతే తాత్కాలిక రహదారి మూసివేతలు, భద్రతా ఏర్పాట్లు పెంపు, దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజ్ మరమ్మత్తులు చేయాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసం శాంతియుత వాతావరణంలో జరగడానికి మున్సిపల్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ముత్తారం గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సూదాటి రవీందర్ రావును 1989–1990 బ్యాచ్‌కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం రాత్ పల్లి పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ రావును శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా సహచర మిత్రులు మాట్లాడుతూ ఇటీవల స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నిక కావడం గర్వ కారణం అని అన్నారు. అనంతరం సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడుతూ గత 36 సంవత్సరాల కింద విడిపోయి వివిధ హోదాలతో ఉన్నవారు మళ్లీ అందరూ ఒకచోట కలుసుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో తమ పదవ తరగతి మిత్రులందరికీ ఎలాంటి సహాయ సహకారాలు అందజేయడానికి ముందు ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా సహచార మిత్రులందరు ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/ముత్తారం :** మండలంలోని జిల్లెల్లపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం, ఉప సర్పంచ్ జన్నె శ్రీవాణి ప్రవీణ్, పి ఆర్ ఐ ఏఈ జగదీష్ ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో నూతన భవన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గడ్డం గట్టయ్య, చిగురు పోచయ్య, రుద్రవేణ, రేవతి, శంకర్, సిద్ధ సమ్మయ్య, అనవేన తిరుమల సాయి కుమార్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట్ గ్రామంలో బుధవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (NMNF) లో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై మండల వ్యవసాయ అధికారి అనూష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకత దాని వలన కలిగే ప్రయోజనాలు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి లక్ష్మణ్, మండల వ్యవసాయ అధికారి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి హారికతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన సమష్టి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్‌పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. జిల్లాలో అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, అమ్మకం తదితర అంశాల్లో జనవరి 2025 నుండి జిల్లాలో ఇప్పటి వరకు 37 కేసులు నమోదు చేశామని అన్నారు. 87 మంది నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. జిల్లాలో 42 కిలోల 225 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డి అడిక్షన్ కిట్ల ద్వారా తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం, రవాణా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, దేశాల భూపాల్, మోహసిన ఫర్వీన్, బైరెడ్డి అయోధ్య రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం గోదావరిఖనిలోని సింగరేణి ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. స్టేట్ కో కన్వీనర్ సోమ వెంకటేశ్వర్లు, మహిళా స్టేట్ కోకన్వీనర్ ఎస్.లక్ష్మి ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం పెద్దపల్లి జిల్లా, కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో సమాచార హక్కు చట్టం 2005 అమలు తీరులో ఎదురవుతున్న తీవ్ర ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమాచార కమిషనర్లకు వారు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల వివరాల బోర్డులు లేకపోవడం, 30 రోజుల గడువులోగా సమాచారం ఇవ్వకపోవడం, అప్పీళ్లు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, రికార్డులను డిజిటలైజేషన్ చేయాలని, సెక్షన్ 4 కింద స్వచ్ఛంద ప్రకటనలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జంగచక్రధర్ రెడ్డి, కో కన్వీనర్ ఆరెల్లి మల్లేష్, ఎం.రాజేశం, ఎస్.నాగేశ్వర్, జి.సురేష్, ఎండి.తాజుద్దీన్ బాబా, జి.చిరంజీవి, జి.చంద్రమౌళి, పి.రాజ్ కుమార్, ఓల్లే తిరుపతి కె.గుణకరం తదితరులున్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బహిరంగ వేలం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బుధవారం రోజున, కొబ్బరి కాయలు పూజ సామాగ్రి అమ్ముకొను హక్కు వేలం, కొబ్బరిముక్కలు పోగు చేసుకొను హక్కు వేలం సదరు దేవస్థానంలో నిర్వహించారు. ఇట్టి వేలంలో కొబ్బరికాయలు పూజ సామాగ్రి సంవత్సరం పాటు అమ్ముకొను హక్కు వేలం గోరంటల, వరలక్ష్మి అక్షరాల, తొమ్మిది లక్షల డెబ్బైవేయిల ఒక్క వంద పదహారు రూపాయలు గాకు వేలం పాట దక్కించుకున్నారు. కొబ్బరిముక్కలు పోగు చేసుకోను హక్కు వేలం సంవత్సరం పాటు బోయిని, సంపత్ అక్షరాల నాలుగు లక్షల యాభై ఆరువేయిల ఏదు వందల రూపాయలు గాను వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ రా పరిశీలకులు సత్యనారాయణ, ఆలయ కార్య నిర్వహణాధికారి సుధాకర్, ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు, పరమేష్, రామ్ రెడ్డి, నారయణరెడ్డి, కిరణ్, మధుకర్ రెడ్డి, కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చిరంజీవి, నగేష్, శ్రీనివాస్ ఆలయ సిబ్బంది తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ

### ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన జువ్వాడి బ్రదర్స్

**ప్రజాపక్షం/కోరుట్ల :** ప్రజా పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలకు పెద్దపీట వేయడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని జువ్వాడి నరసింగరావు అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొంది మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ మొహమ్మద్ షాహెద్ ఉల్ ఆహాద్ కాంగ్రెస్ కౌన్సిలర్ తో కలిసి విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేశారు. ముందుగా కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల ఆవరణలో గల స్వర్గీయ మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి గోదాం చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా డైమండ్ హోటల్ నుండి తిరిగి కొత్త బస్టాండ్ వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కొత్త బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అలాగే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడమే కాకుండా కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మెట్‌పల్లి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని అందులో భాగంగానే కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్‌గా తిరుమల వసంత గంగాధర్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావు జువ్వాడి కృష్ణారావుతో పాటు



పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్. షాహెద్ ఉల్ అహద్, కౌన్సిలర్లు చిట్యాల లక్ష్మి నారాయణ, ఎడ్ల జలజ సురేష్,శీలం జయలక్ష్మి వేణు గోపాల్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్,దాసరి సునీత రాజశేఖర్, రెంజర్ల కళ్యాణి తెడ్డు శ్రీజ విజయ్. ఉమేరా కౌసర్ వాసిద్, సనా సుల్తానా రిజ్వాన్. మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి. తోట గంగాధర్. వాసీద్. మోర్తాడ్ లక్ష్మి నారాయణ, తోట గంగాధర్ అబ్దుల్ రహీం, అబ్దుల్ ఖయ్యూం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, రహీం చిన్న మెట్పల్లి సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటిజెఈఈ, నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్‌లు తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్, వుషూ, సైక్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో 15 మంది విద్యార్థులను ఈనెల 20వ తేదీ నుంచి జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## కప్ గెలిచిన క్రీడాకారులకు అభినందన

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండల ఎబివిపి ఆధ్వర్యములో బుదవారం నిర్వహించిన మండల వాలీ బాల్ పోటీలలో మల్యాల బాలుర ఉన్నత పాఠశాల జట్టు సీనియర్ జట్లపై విజయం సాధించి కప్ గెలుచుకుంది. ఈ సందర్భముగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనుపమ, ఏఏపిసి చైర్మన్ శ్రావణి ఉపాధ్యాయులు, క్రీడాకారులను, పాఠశాల పీడీ విశ్వ ప్రసాద్‌ను అభినందించారు. అనంతరం గెలిచిన కప్‌ను ప్రధానోపాధ్యాయులు అనుపమకు అందచేశారు.

## మండల కేంద్రంలో న్యాక్

**ప్రజా పక్షం/మల్యాల :** బిఎన్ రావ్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మెషిన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు బుదవారం ధృవ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మహిళలు వివిధ రంగాల్లో శిక్షణ పూర్తి చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని, నైపుణ్య శిక్షణ ద్వారా స్వయం ఉపాధి పొందే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొట్ల జయ, ఉప సర్పంచ్ వినయ్, మల్యాల తహసిల్దార్ వసంత, బి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఈవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుడిపై దాడిని ఖండించిన పిల్లి శ్రీనివాస్

**ప్రజాపక్షం/ధర్మపురి :** బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుపై ఇటీవల జరిగిన దాడిని జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ధర్మపురిలో బుధవారం ఆయన మాట్లాడుతూ యాదగిరి బాబుపై జరిగిన దాడి రాజకీయ విద్వేషం, విష ప్రచారాల నేపథ్యంలో జరిగిన ఘటనగా ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులను ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు. జిల్లాలోని కొందరు నాయకులు యాదగిరి బాబు ఎదుగుదలను ఓర్వలేక విద్వేషంతో పుట్టించిన పుకార్ల మూలంగా దాడి జరిగిందన్నారు. అధ్యక్షుడి ఇంటిపై దుర్మార్గంగా దాడికి పాల్పడిన వారిని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పిల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసు : ఎస్ఐ జి.నవీన్

**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం :** మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తానని ఎస్ఐ నవీన్ కుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బుధవారం ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. బైక్‌లపై ఆకతాయిలుగా తిరుగుతున్న వ్యక్తులతో పాటు మైనర్‌లు డ్రైవింగ్ చేస్తున్న వారిని వాహనాలతో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారు. బైక్‌లపై ఆకతాయికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్సై ఆకతాయిలను హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### సుందిళ్ల దేవాలయం, బొగ్గు గనులను సందర్శించిన

## సమాచార హక్కు కమిషన్ రాష్ట్ర కమిషనర్లు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా గోదావరిఖని సమీప సుందిళ్ల గ్రామంలోని పురాతన శ్రీలక్ష్మి నృసింహస్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ కమిషనర్లు పి.వి.శ్రీనివాస రావు, దేశాల భూపాల్, మోహసిన పర్వీన్, బొరెడ్డి అయోధ్యరెడ్డిలతోపాటు సింగరేణి రామగుండం ఆర్‌జి1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఈ.వో. రాజ్‌కుమార్ వారికి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోదావరిఖనిలోని 2ఎ భూగర్భ బొగ్గు గనిని, ఒ.సి.పి.5 ప్రాజెక్టును సందర్శించారు. బొగ్గు గనుల్లో ఉద్యోగుల పని, బొగ్గు ఉత్పత్తి, తరలించే విధానాల గురించి రాష్ట్ర కమిషనర్లకు జీఎం లలిత్‌కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం కె.చంద్రశేఖర్,




ఎజీఎం ఎ.అంజనేయులు, సీఎంవోఏఐ జనరల్ సెక్రటరీ కె.మల్లేషం, ప్రాజెక్టు ఆఫీసర్ డి.రమేష్, ఏజెంట్ డి.రమేష్, మేనేజర్ ఎస్‌కె.అల్లావుద్దీన్, పి.శ్రీనివాస్, డీజీఎం ఫారెస్టు బి.కర్ణ, అడిషనల్ మేనేజర్ దొంత వెంకటేశ్వర్లు, సర్వే ఆఫీసర్ డి.చంద్రమౌళి, వెల్ఫేర్ ఆఫీసర్ డి.గణేష్, సెక్యూరిటి ఆఫీసర్ ఎం.వీరారెడ్డిలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉండాల్సిన స్కూల్ వరండాలో వాహనాలు



### జగిత్యాల రూరల్ ఎంఈఓ ఆదేశాలు లెక్కచేయని ఉపాధ్యాయులు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులతో కూడిన భవనాలు ఉంటున్నాయని అప్పుడప్పుడు మనం వార్తల్లో చూస్తూనే ఉన్నాం కానీ జగిత్యాల రూరల్ మండలం పొలస గ్రామంలోనీ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉండాల్సిన వరండాలో నిత్యం ఉపాధ్యాయుల ద్విచక్ర వాహనాలను పార్క్ చేస్తున్నారని వరండాలో మధ్యాహ్న భోజనం చేయవలసిన విద్యార్థులు పక్కనే ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఉర్దూ మీడియం బిల్డింగ్ వరండాలో కూర్చుని విద్యార్థులు భోజనం చేస్తున్నారని వరండా నుంచి లోపలి గదులలోకి వెళ్ళడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. ఉపాధ్యాయులు, విద్యార్థులు కూర్చొనే వరండాలో వాహనాలు పార్క్ చేస్తుండడం పై గత కొన్ని రోజుల క్రితం ప్రజాపక్షం జగిత్యాల విలేకరి జగిత్యాల రూరల్ మండల విద్యాధికారి గంగాధర్‌కు సమస్యను తెలుపగా స్పందించిన జగిత్యాల ఎంఈఓ ఉపాధ్యాయులను హెచ్చరించి మరోసారి పునరావృతం కాకుండా ఉపాధ్యాయులు చూసుకోవాలని ఆదేశించగా వారం రోజుల తర్వాత ఉపాధ్యాయులు వరండాలో వారి వాహనాలను పార్క్ చేస్తున్నారని ఎంఈఓకు తెలుపగా ఎంఈఓ ఆదేశాలను లెక్కచేయడం లేదని జగిత్యాల ఎంఈఓ స్వయంగా ప్రజాపక్షం రిపోర్టర్‌కు తెలపడం ఉపాధ్యాయుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పొలస ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల తీరుపై విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అని తెలిసింది ఇప్పటికైనా జగిత్యాల జిల్లా విద్యాధికారి స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటారా లేదో చూడాలి.

## టెక్నో గెలాక్సీ ఎగ్జిబిషన్‌లో ఎన్‌టిపిసికి అవార్డు




**ప్రజాపక్షం/ గోదావరిఖని :** రాయ్‌పూర్‌లో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు జరిగిన టెక్నో గెలాక్సీ ఎగ్జిబిషన్‌లో రామగుండం అండ్ తెలంగాణ ఎన్‌టిపిసి బృందం పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచింది. ఒఅండ్‌ఎం కాన్ఫరెన్స్ఇండియన్ పవర్ స్టేషన్లు(ఐపిఎస్) 2026 పురస్కరించుకొని 'నాణ్యత, విశ్వసనీయతతో థర్మల్ జనరేషన్‌ను అప్టిమైజ్ చేయడం' అనే అంశంపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఐపిఎస్ 2026 ప్రదర్శన కోసం రామగుండం ఎన్‌టిపిసి నుంచి మూడు మోడల్‌లు ఎంపికయ్యాయి. ఎంజిఆర్ టీమ్ అభివృద్ధి చేసిన అబ్సల్యూట్ బ్లాక్ సిస్టమ్, ఆర్‌ఎస్‌టిపిఎస్, ఎఫ్‌ఎం టెస్టప్ సమర్పించిన బెల్డైడార్ ఎక్స్‌మోడల్‌పై ప్రత్యేక ప్రశంసలు లభించాయి. టెక్నో గెలాక్సీ అవార్డుల కింద ఎన్‌టిపిసి దక్షిణ ప్రాంతం మొదటి విజేతగా ఎంపికైంది. సాంకేతిక నైపుణ్యం, నిబద్ధదత, ఆవిష్కరణలకు రామగుండం ఎన్‌టిపిసి ప్రాంతానికి లభించిన ఉత్తమ గుర్తింపు అని పేర్కొంటూ స్థానిక ఉన్నతాధికారులు బృంద సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

## వాసుదేవ హాస్పిటల్ వైద్యుల అరుదైన శస్త్రచికిత్స

### కోరుట్లలో 6 కిలోల భారీ అండాశయ కణితి తొలగింపు

**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల పట్టణంలో అరుదైన భారీ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది. పట్టణానికి చెందిన 48 ఏళ్ల మహిళ గత కొంతకాలంగా తీవ్రమైన కడుపు ఉబ్బరం, నొప్పితో బాధపడుతూ చికిత్స కోసం స్థానికంగా ఉన్న వాసుదేవ హాస్పిటల్‌ను సంప్రదించారు. ఆసుపత్రిలోని శస్త్రచికిత్స నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆమె అండాశయంలో భారీ పరిమాణంలో ముసినస్ సిస్టిక్నియోప్లాజమ్ (Large Mucinous Cystic Neoplasm of Ovary) ఉన్నట్లు గుర్తించారు. ఈ కణితిని వేగంగా పెరిగి కడుపులో ఒత్తిడి, నొప్పి వంటి సమస్యలకు కారణమవుతుందని వైద్యులు తెలిపారు. అనంతరం బుధవారం ఉదయం డా మనోజ్ కుమార్ పసునూరి (ఎం.ఎస్) ఆధ్వర్యంలో వైద్య బృందం క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించింది. శస్త్రచికిత్సలో మహిళ కడుపు నుండి సుమారు 6 కిలోల బరువున్న భారీ కణితిని విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, త్వరలోనే పూర్తిగా కోలుకుంటారని వైద్యులు వెల్లడించారు. ఈ శస్త్రచికిత్సలో డా విజయశ్రీ పసునూరి, డా ప్రియాంక, ఆసుపత్రి సిబ్బంది, శేఖర్,వినయ్ కీలక పాత్ర పోషించారు. వైద్యుల సేవలను రోగి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు ప్రశంసించారు. వైద్యుల ప్రకారం, ముసినస్ సిస్టిక్ నియోప్లాజమ్ అనేది అండాశయంలో ఏర్పడే ఒక రకమైన కణితి. ఇందులో జిగట పదార్థం (మ్యూసిన్) నిండి ఉండి, ఇవి వేగంగా పెరిగి పెద్ద పరిమాణం దాల్చే అవకాశం ఉంటుంది. ప్రారంభ దశలో గుర్తించి శస్త్రచికిత్స చేయడం ద్వారా రోగికి పూర్తి స్థాయి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. అరుదైన శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యులకు కోరుట్ల ఐ.ఎం. ఏ.రాష్ట్ర అధ్యక్షులు డా,అనూప్ రావు, అధ్యక్షులు డా రాజేష్ రేగొండ,డా. జగదీశ్వర్,డా. అన్వేష్, డా.రమేష్ అభినందనలు తెలిపారు.




## గర్భిణీకి రక్తదానం



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందన సముద్రాల రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. జిల్లా కేంద్రంలోని వనిత ఆసుపత్రిలో ఉన్న నిండు గర్భిణికి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమని గాలిపెల్లి కుమార్ ద్వారా సమాచారం అందుకున్న సముద్రాల అనిల్ వెంటనే కరీంనగర్‌లోని ఆయుష్ బ్లడ్ బ్యాంకులో తన బి పాజిటివ్ రక్తాన్ని అందించి కుటుంబానికి ధైర్యాన్నిచ్చారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఆపద సమయంలో ఎవరికైనా బ్లడ్ అవసరముంటే ఇవ్వడానికి, ఇతరులతో ఇప్పించడానికి సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం పేషెంట్ కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, యువకులు అనిల్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## గోదావరి పుష్కరాలపై సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గోదావరి పుష్కరాలపై తహసీల్దార్ బి.ఎస్.ఎస్ వరప్రసాద్ బుధవారం అధికారులతో ముందస్తు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్కరాలకు మరో ఏడాదిన్నర సమయం ఉన్న నేపథ్యంలో ఘాట్లను ఆధ్యాత్మిక వాతావరణంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ తదితర శాఖలు సమన్వయంతో పని చేసి భక్తుల రద్దీని అంచనా వేసుకుని రోడ్లు, లింక్ రోడ్లు, పార్కింగ్, తాగునీరు, స్నాన ఘాట్లు, సానిటేషన్, పైప్‌లైన్లు వంటి మౌలిక వసతులను సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని తహసీల్దార్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ చిప్ప గణేష్, ఎఇఇ బి. మల్లేష్, పంచాయతీ, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దుబ్బ రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు బుధవారం చేపట్టారు. మహాశివరాత్రి సందర్భంగా టికెట్ల ద్వారా రూ.27,38,312, హుండీ ద్వారా రూ.21,27,684, వేలం పాట ద్వారా రూ.12,71,000 రాగా, మొత్తం రూ.61,36,996 సమకూరినట్లు ఆలయ ఇఓ అనూష వెల్లడించారు. అలాగే బంగారం 33గ్రా.510మి.గ్రా, వెండి 7.580 కి.గ్రా సమకూరినట్లు ఇఓ పేర్కొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి తొలి అడుగు ఎస్ఆర్ఆర్ ప్రాంగణం

### అధ్యాపకుల వినూత్న ప్రచారం



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) అధ్యాపకులు 2026–27 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల తిమ్మాపూర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అలుగునూర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల చింతకుంట, తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల కరీంనగర్, తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల కరీంనగర్, తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల ఎలగందల్, తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల గర్రెపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల చిగురుమామిడి, తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల చిగురుమామిడి, ప్రభుత్వ జూనియర్ కళాశాల కోహెడ తదితర కళాశాలలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఉన్న కోర్సుల వివరాలు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించ తెలియజేశారు. ఈ సందర్భంగా జూనియన్ కళాశాల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులతో సమావేశమై ఎస్ఆర్ఆర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకునే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. అధ్యాపకులు కెప్టెన్ ఆర్.సంజీవ్, ఎం.రాజేష్, డాక్టర్.టి.స్వరూపారాణి, డా.ఎం.మల్లారెడ్డి, బి.ఎలిజబెత్ రాణి, డా.ఆర్.రామకృష్ణ, డా.బి.సతీస్ కుమార్, డా.శ్యామల చంద్ర, డా.బి.నరేష్, డా.సిహెచ్ ప్రవీణ, డా.జె. రమేష్, డా.వి.శ్రీనివాస్, కె.ప్రేమ్ చందర్, ఎం.సతీష్ రెడ్డి, డా.ఎల్. కొమురారెడ్డి, కెఎస్ ప్రణీత్ చౌదరి, సిహెచ్ వినయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్‌లు పి.నితిన్, టి.రాజయ్య, అడ్మిషన్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.సురేందర్ రెడ్డి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, దోస్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.రామకృష్ణ ప్రచారానికి వెళ్లిన అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.

## మహిళా సమాఖ్యలు అండగా ఉండాలి

### స్టేట్ సెర్ప్ జెండర్ ప్రాజెక్టు డైరెక్టర్ జమున



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ఈ ఆధునిక దేశంలో మహిళలు ఇంకా వివక్షను ఎదుర్కోవడం జరుగుతుందని, వారికి సరియైన గుర్తింపు లభించడం లేదని అందుకోసం మహిళల కోసం, వారి హక్కుల కోసం, వారి రక్షణ కోసం సెర్ప్ ఆధ్వర్యంలో జిల్లా, మండల, గ్రామ మహిళ సమాఖ్యల ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో జెండర్ సఖీ కమిటీల ద్వారా కృషి చేయడం జరుగుతుందని స్టేట్ సెర్ప్ జెండర్ డైరెక్టర్ జమున అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం మండల సమాఖ్య పదాధికారులకు, సోషల్ యాక్షన్ సభ్యులకు, ఎపిఎంలకు జెండర్ రిసోర్స్ సెంటర్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ సెర్ప్ జెండర్ డైరెక్టర్ జమున మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలు, వేధింపుల పట్ల వారికి అండగా ఉండుటకు మహిళ సమాఖ్యల ద్వారా తోడుగా ఉండేలా, ముఖ్యంగా గృహహింస, వరకట్న వేధింపులు, ఈవ్ టీజింగ్, అత్యాచారాలు, అక్రమ రవాణా తదితర సమస్యలు ఎదురైనప్పుడు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా జెండర్ కమిటీ సభ్యులు చూడాలని అన్నారు. స్థానిక సంస్థల సహకారం అంటే పోలీసువారితో న్యాయ సలహాలు తదితరుల సహకారంతో బాధితులకు అండగా ఉండాలని, బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగేలా మహిళ సమాఖ్యలు అండగా ఉండాలి,న్యాయం జరిగేలా చూడాలని, మహిళలకు సామాజిక భద్రత కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ డిపియం రమేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజన, కార్యదర్శి ఎన్. ఆమనీ, కోశాధికారి సి.హెచ్. హరిత, జిల్లా ఐబీ హెచ్.డి. ఎపియం గంగాధర్, ఎల్.హెచ్ ఎపియం త్రివేణి, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి ఎపియంలు సమత, రాజయ్య, ప్రవీణ్, మూడు మండలాల మండల సమాఖ్య అధ్యక్షురాళ్లులు, కార్యదర్శి, కోశాధికారులు, జెండర్ కమిటీ సభ్యులు, జిల్లా సమాఖ్య సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లులు తదితరులు హాజరయ్యారు.

## సమాచార హక్కును లెక్కచేయని అధికారులు

### 80 రోజులు గడిచినా స్పందన లేదు

### మట్ట పవన్ రెడ్డి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలం పరిధిలోని కనగర్తి గ్రామంలో సమాచారం హక్కు చట్టం కింద దాఖలు చేసిన ఆర్‌టీఐ దరఖాస్తుకు 80 రోజులు గడిచినా స్పందన రాకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కనగర్తి గ్రామానికి చెందిన మట్ట పవన్ రెడ్డి గ్రామ పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదలైన నిధుల మంజూరు, ఖర్చుల వివరాలు, అభివృద్ధి పనుల అంచనాలు, టెండర్ ప్రక్రియ, బిల్లులు, ఓచర్లు, లబ్ధిదారుల జాబితా, పనుల అమలు స్థితి తదితర అంశాలపై పూర్తి వివరాలు ఇవ్వాలని కోరుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం అధికారికంగా ఆర్‌టీఐ అప్లికేషన్‌ను గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమర్పించారు. అప్లికేషన్ సమర్పించిన రోజునే రిసీవ్డ్ కాపీ తీసుకున్నట్లు ఆయన తెలిపారు. చట్టం ప్రకారం 30 రోజుల్లోపు సమాచారం అందించాల్సి ఉన్నప్పటికీ, 80 రోజులు పూర్తయినా సంబంధిత కార్యాలయం నుంచి ఎటువంటి సమాధానం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరమైన నిబంధనలు ఏమంటున్నాయి.? సమాచార హక్కు చట్టం ప్రకారం 30 రోజుల్లో పునఃమాచారం ఇవ్వాలి. సమాచారం ఇవ్వకపోతే కారణాలు తెలియజేయాలి. నిర్లక్ష్యం వహించిన అధికారిపై జరిమానా విధించే అధికారం సమాచారం కమిషన్‌కు ఉంది. అయితే ఇప్పటివరకు ఎలాంటి లిఖితపూర్వక సమాధానం లేకపోవడం గమనార్హమని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ప్రజల డబ్బు ప్రజలకే సమాచారం ప్రభుత్వ నిధులు ప్రజల పన్నుల రూపంలో సమకూరుతాయని, వాటి వినియోగంపై ప్రజలకు తెలుసుకునే హక్కు ఉందని మట్ట పవన్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి పనులపై పారదర్శకత లేకపోతే అనుమానాలు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. గ్రామంలో జరిగిన రహదారి నిర్మాణం, కాలువల మరమ్మతులు, భవన నిర్మాణాలు, స్ట్రీట్ లైట్లు, శుద్ధి నీటి పథకాలు వంటి పనులపై ఖర్చుల వివరాలు బహిరంగంగా ప్రదర్శించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తదుపరి చర్యలు సమాచారం తక్షణమే అందజేయాలని, లేనిపక్షంలో మొదటి అప్పీల్ దాఖలు చేసి పై అధికారులను ఆశ్రయిస్తామని, అవసరమైతే రాష్ట్ర సమాచారం కమిషన్‌ను సంప్రదిస్తామని ఆయన తెలిపారు. గ్రామ పంచాయితీ అధికారులు ఈ విషయంపై స్పందించి పారదర్శకంగా వ్యవహరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థులు వృత్తిని ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాలి

### జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి నందు కెరీర్ గైడెన్స్, ఉపాధి కల్పనా కార్డ్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ పాల్గొన్నారు. తాను మాట్లాడుతూ విద్యార్థులకు ఏ ఏ రంగంలో భవిష్యత్తులో ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి అనే ముఖ్యమైన అంశములపై విద్యార్థులతో చర్చించారు. విద్యార్థుల సందేహాలకు సమాధానాలు, సూచనలు ఇచ్చారు. ఉపాధి కల్పనా కార్డ్ యొక్క ప్రాముఖ్యత గురించి కూడా వివరించామని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. ఈ కార్డు కొరకు ముందుగా అప్లై చేసుకున్న వారికి కలిగే సీనియారిటీ, స్థానికతకు ఉన్న ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియాజేశారు. విద్యార్థులు తమ వృత్తి మార్గాన్ని ప్రణాళికాబద్ధంగా రూపొందించుకొని కోరుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రయ్య, కెరియర్ గైడెన్స్ కో ఆర్డినేటర్ జి.నీరజ, మెంటార్ జి.తిరుపతి, డా.జి శ్రీలత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో భవిత విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/కరీంనగర్ :** పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన రాష్ట్రస్థాయి దివ్యాంగ క్రీడా పోటీల్లో కరీంనగర్ జిల్లాలోని భవిత కేంద్రాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లాలోని చిగురుమామిడి, తిమ్మాపూర్, కరీంనగర్ రూరల్ భవిత కేంద్రాల్లో చదువుతున్న దివ్యాంగవిద్యార్థులు అండర్ 14, అండర్ 17 రన్నింగ్ పోటీల్లో విజయం సాధించారు. చిగురుమామిడి భవిత కేంద్రానికి చెందిన రెంటాల సాత్విక్ రెడ్డి అండర్ 14 మానసిక దివ్యాంగుల రన్నింగ్ విభాగంలో మూడో బహుమతి సాధించాడు. తిమ్మాపూర్ మండలం మోహమ్మద్ అమన్ ఖాన్ అండర్ 14 బధిరుల విభాగంలో రెండవ బహుమతి కైవసం చేసుకున్నాడు. కరీంనగర్ రూరల్ మండలం ఏలూరి పవన్ సాయి అండర్ 14 మానసిక దివ్యాంగుల విభాగం 50 మీటర్ల పరుగు పందెంలో మూడవ బహుమతి సాధించారు. రాష్ట్ర స్థాయి దివ్యాంగ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యా అధికారి అభినందించారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు. ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు, ప్రోత్సాహం, సమగ్ర వేదికలు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పోటీలకు విద్యార్థులను తీసుకెళ్లిన వారిలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, ఐ.ఈ.ఆర్.పి.ఎస్ రాపర్తి గణేష్, శ్రీలత, తిరుపతి, తల్లిదండ్రులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.టి.నరేంద్ర బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వనజ, సిబ్బందితో సమావేశమై జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు విధానం, వాటి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని వ్యాధి నిరోధక టీకాల గది, మందుల నిల్వలు, ప్రయోగశాలలో నిర్వహిస్తున్న రక్త పరీక్షల వివరాలను పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ భాస్కర్, నర్సింగ్ ఆఫీసర్ రాజేందర్, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, ఫార్మసిస్ట్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మాజీ ఎంపిపి బేర



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. తన గెలుపును అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు, పోలీసులు కలిసి అడ్డుకోవడానికి ప్రయత్నించారని బహిరంగంగా ఓటమి పాలైన తర్వాత ఆరోపించాన మాజీ ఎంపిపి, మాజీ కౌన్సిలర్ బేర సత్యనారాయణ తన కుమార్తెతో పాటు దాదాపు ఇరవై మంది అనుచరులతో బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీ కండువా కప్పుకుని ఆ పార్టీలో చేరారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో బేర సత్యనారాయణతో పాటు ఆయన కుమార్తె బేర మౌనిక, ఇరవై మంది బిఆర్ఎస్ కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బేర సత్యనారాయణ నస్పూర్ ప్రాంతంలో కీలక బిఆర్ఎస్ పార్టీలో కీలక నేతగా ఎదిగి ఎంపిపిగా, కౌన్సిలర్‌గా పని చేయడంతో పాటు గతంలో బిఎస్‌పి పార్టీ నుండి ఎమ్మెల్యేగా కూడా పోటీ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసి ఓడిపోయాక బిజెపిలో చేరడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

### జమా మసీద్‌కు ఎసి విరాళం



**ప్రజాపక్షం / కాసిపేట :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మందమర్రి యపాల్ ప్రాంతంలోని జమా మసీద్‌కు హైదరాబాదుకు చెందిన మేకల వ్యాపారి ఏయిర్ కండిషనర్ విరాళంగా అందజేశారు. వేసవి కాలంలో ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం సోదరులు, వృద్ధులు, పిల్లలు ఎండల వల్ల ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందించారు. సెంగిచర్లకు చెందిన మేకల వ్యాపారి హైదర్ తన వంతు సహకారంగా మందమర్రికి చెందిన మేకల వ్యాపారి మల్లేష్ ద్వారా బుధవారం ఈ ఎసిని మసీద్ కమిటీకి అందజేశారు. రంజాన్ మాసంలో చేసిన ఈ దానం పట్ల స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు. హైదర్ కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని మస్జీత్ నిర్వాహకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీద్ నిర్వాహకులు, ముస్లిం సోదరులు, మల్లేష్ పాల్గొన్నారు.

### జనహిత సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తాపీ సంఘ భవనంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. హాజరై రక్తదాతలకు ప్ర శంసా పత్రాలను అందజేశారు.ఆరోగ్యవంతులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కృషి చేస్తా

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** నస్పూర్ కాలనీలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ తెలిపారు. బుధవారం శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో నస్పూర్, శ్రీరాంపూర్ అయ్యప్ప సేవా సమితి భక్తులు మేయర్ తో పాటు నస్పూర్ ఏరియా కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మనిషిలో క్రమశిక్షణ, సేవా భావం పెరుగుతాయన్నారు. ఎంఎల్‌ఏ ప్రేంసాగర్ రావు సహకారంతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. నస్పూర్ వంటి పెద్ద ప్రాంతంలో అయ్యప్ప దేవాలయం నిర్మించుకోవాల్సిన బాధ్యత భక్తులపై ఉందని, అందులో తాను భాగస్వామినవుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు కార్పొరేటర్లు అగలూటి రాణి రాజు, రాచకొండ గోపాలరావు, బొడ్డు స్వప్న తిరుపతి, ఇరుగదిండ్ల రవిందర్, ఎంబడి కుమారస్వామి, మర్రి రాజమౌళి, తోట రజిత శ్రీనివాస్లను అయ్యప్ప భక్తులు శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నస్పూర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గోలి వజ్రవేలు, గౌరవ అధ్యక్షుడు పేరం రమేష్, శ్రీరాంపూర్ అయ్యప్ప సేవా సన్నిదానం అధ్యక్షుడు బొడ్డు లక్ష్మ ణ్, ప్రధాన కార్యదర్శులు మారిశెట్టి కుమారస్వామి, భాస్కర్ల రాజేశం, నాయకులు వంగ శివ, సుంకెనపెల్లి రాజేందర్, మర్రి మొగిళి, శ్రీనివాస్, సాంబశివ, రాజేందర్, ప్రణయ్, సురేశ్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అరాచకాలను ప్రజలు తిప్పికొడతారు

మాజీ ఎంఎల్‌ఎ దుర్గం చిన్నయ్య

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** మున్సిపల్ ఎన్నికల్లో కాక వెంకటస్వామి కుటుంబం చేస్తున్న దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని మాజీ ఎంఎల్‌ఎ దుర్గం చిన్నయ్య విమర్శించారు. బుధవారం బెల్లంపల్లిలో బిఆర్ఎస్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను బిఆర్ఎస్ 14 స్థానాల్లో గెలిచి పూర్తి మెజారిటీ సాధించినప్పటికీ, మంత్రి వివేక్ వెంకటస్వామి గుండాయిజంతో ఎన్నికను అడ్డుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. పోలీసులను ఉసిగొలిపి అక్రమ కేసులు పెట్టించారని, ప్రజల తీర్పును ధిక్కరిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో నైతిక విజయం బిఆర్ఎస్ దేనని చిన్నయ్య స్పష్టం చేశారు. తాము 14 స్థానాల్లో గెలిచి కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చామన్నారు. ఎంఎల్‌ఎ గడ్డం వినోద్ అధికార బలంతో స్వతంత్ర సభ్యులను బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. డబ్బు, మద్యం ఆశ చూపి, పోలీసుల సాయంతో సభ్యులను ప్రలోభపెట్టి అక్రమంగా పురపాలన పగ్గాలు చేపట్టారని విమర్శించారు. కాక కుటుంబం అరాచకాలు శృతిమించిపోయాయని, రాబోయే రోజుల్లో ప్రజలు వీరికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రతిపక్షంగా ఉండి ప్రజల గొంతుకగా నిలుస్తామని, పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నెలవంక దర్శనంతో రంజాన్ ప్రారంభం

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ఆకాశంలో బుధవారం రాత్రి నెలవంక దర్శనమివ్వడంతో రంజాన్ మాసం ప్రారంభమైందని ముస్లిం మత పెద్దలు తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో గురువారం తెల్లవారుజాము నుంచి ముస్లింలు తొలి ఉపవాసం ఆచరించనున్నారు. అత్యంత పవిత్రమైన ఈ మాసంలో నెల రోజులపాటు కఠోర నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు కొనసాగుతాయి. తెల్లవారుజామున సహార్‌తో ఉపవాసం ప్రారంభించి సాయంత్రం ఇఫ్తార్‌తో విరమిస్తారు. బుధవారం రాత్రి నుంచే పట్టణంలోని మసీదుల్లో ఖురాన్ పఠనం, తరావీ నమాజ్లు మొదలయ్యాయి. ప్రార్థనల కోసం మసీదులను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలోనే అవతరించిందని భక్తులు విశ్వసిస్తారు. ఉపవాసాల ద్వారా ఆత్మ ప్రక్షాళన సాధ్యమవుతుందని నమ్మకం. ఈ మాసంలో ప్రార్థనలు, దానం, సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. ప్రతి రోజు రాత్రి ఇషా నమాజ్ అనంతరం రాత్రి 8.30 నుంచి



10 గంటల వరకు తరావీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. హాఫిజ్‌లు ఖురాన్ పారాయణం చేస్తారు. రంజాన్ మాసంలో ఫిత్ర, జకాత్ రూపంలో పేదలకు సహాయం అందించడం ఆనవాయితీ. ఏడాది పొడవునా సంపాదించిన ఆదాయంలో కొంత భాగాన్ని అవసరమైన వారికి ఆహారం, వస్త్రాల రూపంలో అందజేస్తారు. నెల రోజుల ఉపవాసాల అనంతరం మళ్లీ నెలవంక దర్శనంతో ఈద్ ఉల్ ఫితర్ పండుగను జరుపుకుంటారు.

## బిఆర్ఎస్‌కు అవకాశం లేకుండా చేశాం

ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్‌కు అవకాశం లేకుండా చేశామని సిర్పూర్ శాసనసభ్యుడు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయంలో పార్టీ, వ్యక్తి, మతం చూడలేదని స్పష్టం చేశారు. చైర్మన్‌గా కాంగ్రెస్, వైస్ చైర్మన్‌గా బిజెపి అభ్యర్థులు గెలవడంతో బిఆర్ఎస్ ప్రభావాన్ని పూర్తిగా నిలువరించగలిగామని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో 22 సీట్లు సాధించిన బిఆర్ఎస్‌ను ఈసారి 11 స్థానాలకే పరిమితం చేసి ప్రజలు తిరస్కరించారని హరీష్ బాబు విమర్శించారు. ఎన్నికల సమయంలో హిందూ మహిళను చైర్మన్ చేస్తామని హామీ ఇచ్చామని, అయితే బిజెపికి 5 సీట్లు మాత్రమే రావడంతో అది సాధ్యం కాలేదని వివరించారు. పట్టణ అభివృద్ధి విషయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు విశ్వేశ్వరరావు, గజ్జల లావణ్య, లక్ష్మ ణ్, మిట్టపల్లి కమల, నాయకులు సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, బాల్కశ్యామ్, కోంగ్ర మనోహర్ గౌడ్, ఎలములే మల్లన్న, చిలువేరు ప్రవీణ్, అరుణ్ లోయా, గొల్లపల్లి వీరభద్ర చారి, చిప్పకుర్తి శ్రీనివాస్, ఒడ్డేటి నాని, రాచర్ల మహేష్ యాదవ్, డోంగ్రే కార్తీక్ పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ లబ్దిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కృషితో ఈ చెక్కులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద రపజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఆదరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని అన్నారు. ఆయన ఈ సందర్బంగా స్వయంగా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. నిజాంసాగర్ మండలానికి చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి చెక్కులను మండలంలోని కొమలంచ గ్రామానికి చెందిన లబ్దిదారులకు కొమలంచ గ్రామ సర్పంచు లక్ష్మీ నాగభూషణంగౌడ్ బుధవారం అందజేశారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన దామనబోయిన భారతి, గూల లక్ష్మీ లకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ బి.నాగభూషణంగౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కిష్టాగౌడ్, ఎంపీటీసీ కాశీరాం, గ్రామ జీపీఓ శంకర్, నాయకులు హెచ్.గంగారాం, డి.చిన్నసంగయ్య, భూమయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని టీజీఎంఎస్ అచ్చంపేట్ మోడల్‌స్కూల్/కళాశాలలో 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు జూనియర్స్ ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులు ఈ సందర్బంగా తమ అనుభవాలు, తమ తోటి విద్యార్థులతో సంబంధాలు, మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. దీంతోపాటు విద్యార్థినులు చేసిన డ్యాన్సులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ఎంఈఓ హాజరుకాగా అచ్చంపేట సర్పంచు, ఉపసర్పంచు, నవోదయా ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా విలేకరికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం / జన్నారం :** రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్న జన్నారం మండల పత్రికా విలేకరి శనిగరపు మహేష్‌కు మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ ఆర్థిక సాయం అందజేశారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహేష్‌ను బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అనంతరం తన వంతు సహాయంగా 5,000 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న విలేకరికి ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మహేష్ త్వరగా కోలుకోవాలని ఆయన కుటుంబ సభ్యులు, సహచర విలేకరులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం/బాల్కొండ : మండలంలోని కిసాన్‌నగర్ ఒడ్డెర కాలనీలోని 5వ వార్డులో రూ.350000 లతో సీసీ డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణం కోసం భూమిపూజ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామరాజుగౌడ్, ఏఈ షరీఫ్, ఈఓ రేణుకాదేవి, ఉపసర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు లక్ష్మణ్, మోతీరాం, ప్రసాద్, హన్మంతు, పోశెట్టి, యాదగిరి, వెంకటేష్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ప్రజాపక్షం/భీమ్‌గల్ : ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నూతనంగా ఎన్నికైన 7వ వార్డు కౌన్సిలర్ అంజుమ కోరారు. బుధవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో వార్డులో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఇచ్చిన మాట ప్రకారం వార్డులలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావలని ప్రజలందరూ వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## విద్యార్థులకు క్యాలెండర్, ఐడెంటీ కార్డు అందజేత



ప్రజాపక్షం/ఆర్మూర్ : మండలంలోని చేపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గ్రామానికి చెందిన కీ॥శే॥ మీనుగు లక్ష్మణ జ్ఞాపకార్థం అతని చిన్న కుమారుడు పోలీస్ రాజేశ్వర్ 110 మంది విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల చేపూర్ ఫోటోతో ప్రతి విద్యార్థుల ఫోటోతో క్యాలండర్‌ను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఐడెంటి కార్డులను సుమారు 10 వేల విలువ గల వాటిని ముద్రించి ఆర్మూర్ పిఏస్ ఎస్‌హెచ్ఓ సత్యనారాయణగౌడ్, ప్రధానోపాధ్యాయురాలు చేతనకుమారి చేతుల మీద విద్యార్థులకు క్యాలండర్లను అందజేశామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండల పీఆర్‌టీయు అధ్యక్షులు అశోక్, తెలుగు పండిత్ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ

### పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ప్రజాపక్షం/బైంసా : బైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,శివాజీ ఆశయాలను అనుసరిస్తూ ప్రజాసేవ చేయాలని పిలుపునిచ్చారు.తిమ్మాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్,శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం,పరిపాలనా దక్షత,ప్రజల పట్ల అంకితభావం నేటి నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఆయన ఆశయాలను అనుసరించి,ప్రజాసేవ చేయడం ప్రతి ప్రజాప్రతినిధి కర్తవ్యమని నొక్కి చెప్పారు.ప్రజల సంక్షేమం,నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు.ముధోల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,గ్రామీణాభివృద్ధి,యువత సాధికారత,సామాజిక ఐక్యత కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు,సర్పంచులు,పార్టీ నాయకులు, యువత,అభిమానులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మల్ మున్సిపల్ నూతన చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లకు ఘన సన్మానం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని మున్సిపాలిటీకి ఇటీవల నూతనంగా ఎన్నికైన చైర్మన్ అప్పాల కావ్య,వైస్ చైర్మన్ అప్పల గణేష్‌లను బుధవారం పలువురు కౌన్సిలర్లు,కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.30వ వార్డు కౌన్సిలర్‌గా నూతనంగా ఎన్నికైన సమందర్‌పల్లి రాజు వారిని కలిసి శాలువాలు కప్పి,పూలగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు,అన్ని రకాల అభివృద్ధి పనులకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధి కుంటుపడిందని విమర్శిస్తూ,ప్రస్తుత పాలకమండలి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్సీ చైర్మన్ ధర్మాజీ రాజేందర్,అయ్యప్ప గారి శ్రీనివాస్,అడప నవీన్,యువజన సభ్యులు పాల్గొన్నారు. మరోవైపు 13వ వార్డు నుండి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ధర్మాజీ రమ్య ఈశ్వర్‌ను ఆ వార్డు కాలనీవాసులు ఘనంగా సత్కరించారు.తనను విజయపథంలో నడిపించిన కాలనీ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలుపుతూ,వార్డులోని మౌలిక సదుపాయాల కల్పన,దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.13వ వార్డును పట్టణంలోనే ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని,ప్రజా సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యతని ఆమె స్పష్టం చేశారు.వార్డు ప్రముఖులు,పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొని నూతన కౌన్సిలర్‌కు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి




ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి: విద్యార్థులు క్రీడల్లో రాణించడంతో సమాజంలో మంచి గుర్తింపు పొందవచ్చని లయన్స్ క్లబ్ కమ్మర్‌పల్లి అధ్యక్షులు గంగాధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని లయన్స్‌క్లబ్ కార్యాలయంలో జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్న 28 మంది విద్యార్థులకు నిర్వహించిన సత్కారం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులను శాలువలతో సత్కరించి మెమోంటోలను అందజేశారు. అనంతరం క్రీడాకారులనుద్దేశించి గంగాధర్ మాట్లాడుతూ మండలంలో క్రీడాకారులను ప్రోత్సహించాలన్న సదుద్దేశ్యంతో ఈ చిరు సత్కార కార్యక్రమాన్ని క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. క్రీడలతోనే మానసిక స్థైర్యం, నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. క్రీడలు మానసిక స్థితి మెరుగుపరుచుకోవడమే కాకుండా శారీరక దారుఢ్యాన్ని, స్నేహ సంబంధాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతాయన్నారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ కార్యదర్శి రేవతి, గంగాధర్, కోశాధికారి రమేష్,రాజశేఖర్, ప్రదీప్, విజయ్, రవీందర్, రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు సాయన్న, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు పాల్గొన్నారు.

## నేడు ఆర్‌టిసి కార్గోలో మిగిలిపోయిన వస్తువుల వేలం

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిజామాబాద్ డిపో 1లో కార్గో విభాగంలోగురువారం ఫిబ్రవరి 19న నిజామాబాద్ బస్టాండ్ ప్రాంగణంలోని కార్గో ఆఫీస్ వద్ద మధ్యాహ్నం 3 గంటలకు తీసుకపోగా మిగిలిన వస్తువుల వేలం నిర్వహించబడుతుందని 1వ డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి వేలంలో వస్తువుల వేలం రేట్లపై 30 శాతం తగ్గింపు ఇవ్వనున్నట్టు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్లాస్టిక్‌ను నిషేధించి బట్ట సంచులను వాడండి

ప్రజాపక్షం/మోర్తాడ్: జాతీయ సేవా పథకం ప్రత్యేక శీతాకాల శిబిరం రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ ఏరివేత, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి ప్రధాన రహదారి గుండా గ్రామ పంచాయతీ దేవాలయం ద్వారా ప్రధాన వీధులతో పాటు ఉప వీధులలో ఈ ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ రజులు ప్లాస్టిక్ ను వినియోగించవద్దని, దాని స్థానంలో బట్ట సంచు, స్టీలు గిన్నెలను వాడాలని అవగాహన కల్పించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందరూ పరిశుభ్రత పాటించాలని కోరారు. సదానంద గౌడ్, కార్యదర్శి మహిపాల్, కళాశాల అధ్యాపకులు గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సందర్శించిన ఎపిఒ



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : న్యూ పోచంపాడ్ గ్రామంలో ఏపీవో రామకృష్ణ ఎఫ్.ఏ రాజేశ్వర్ గ్రామ సర్పంచ్ కొండ శ్రీనివాస్ ఉపాధి హామీ పథకాన్ని సందర్శించి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు.ఉపాధి హామీ కూలీలను పనిలో భాగంగా ఎక్కువ మొత్తంలో పని దినాలను కల్పిస్తామని మరింత ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లామని ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులు ఈ పథకంలో ఉపాధి హామీ పథకంతో ఎందరికో పని దినాలు కల్పిస్తున్న ప్రభుత్వం ఎప్పుడు కూడా అండదండ గా ఉంటుందని ఉపాధి హామీ పథకంలో అందరూ ముందుకు వచ్చి ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పిస్తామని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు ఏపీవో రామకృష్ణ గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్యే,ఎంపీలకు ఆహ్వానం



ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలంలోని కౌట బి గ్రామంలో గల పోచమ్మ దేవాలయంలో ఈనెల 22వ తేదీన జరిగే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,ఎంపీ గోడెం నగేష్ కు,బిజెపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్,బిఆర్ఎస్,మాజీ మంత్రి జోగు రామన్న,మాజీ జడ్పీ చైర్మన్ సుహాసిని రెడ్డి కి ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒరగటి స్వామి,వి.డి.సి చైర్మన్ పిడుగు అశోక్,అలయకమిటి సభ్యులు రాజబాబు,మురళీధర్ రెడ్డి,రమేష్,లంకటి నర్సయ్య పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్‌ను సన్మానించిన టీఎన్జీఓ నేతలు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అప్పాల గణేష్ చక్రవర్తిని టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వెల్మల ప్రభాకర్ ఆధ్వర్యంలోబుధవారం ఉద్యోగులు మర్యాదపూర్వకముగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ..నిర్మల్ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములవుతూనే,ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్,ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్,కోశాధికారి భీమ సురేందర్,ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, స్రవంతి,మోహన్ రెడ్డి,ఆనంద్,ఎండపెల్లి నరేష్ కుమార్,వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రత్యేక విద్య ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండల స్థాయిలో (seta)క్యాలెండర్ మండల బిజెపి నాయకులచే ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పంచాయతీరాజ్ శాఖ డి.ఈ తుకారాం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు సేవాలాల్ తాండ సర్పంచ్ రాథోడ్ సాయినాథ్,ఆడే ఉత్తమ్ ,రాథోడ్ విజయ్,అశోక్ జాదవ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ప్రత్యేక ఉపాధ్యాయులు దరావత్ వినోద్కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## హద్గాం గ్రామంలో పాలకవర్గ సమావేశం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని హద్ గాం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సురేశోల్ల రమేష్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు.గ్రామ అభివృద్ధి పనులు ప్రజల సమస్యలపై వార్డు సభ్యులు గ్రామస్తులతో చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగాధర్ గ్రామ కార్యదర్శి భోజన్న వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు కాల్వ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ హుండీ లెక్కింపునకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/దిలావర్ పూర్ :** నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలోని అత్యంత సుప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ మేరకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంగూర్ మహేందర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి(ఈఓ)భూమయ్య సంయుక్తంగా వివరాలను వెల్లడించారు.గత కొంతకాలంగా భక్తులు స్వామివారికి మొక్కులు రూపంలో సమర్పించుకున్న నగదు,వెండి,బంగారు కానుకలను దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో రేపు ఉదయం నుండి లెక్కిస్తారు.ఈ లెక్కింపు ప్ర క్రియ అంతా అత్యంత పారదర్శకంగా, సిబ్బంది, పోలీసుల పర్యవేక్షణలో కొనసాగుతుందని వారు తెలిపారు.లెక్కింపు పూర్తయిన తర్వాత భక్తులు సమర్పించిన మొత్తం కానుకల వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని అధికారులు వివరించారు.

## వైభవంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/బోథ్ :** బంజార ఆరాధ్య ధైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జన్మదిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంలీల మైదానంలో నిర్వహించిన అధికారిక ఉత్సవాలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,మాజీ మంత్రి జోగు రామన్న,జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్,ఎస్పీ అఖిల్ మహాజన్,అడిషనల్ ఎస్పీ మౌనిక ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బంజారా సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చిన సేవాలాల్ మహరాజ్ అడుగుజాడల్లో అందరూ నడవాలని,సమాజం కొరకు ప్రతీ ఒక్కరు సమయాన్ని కేటాయించాలని అన్నారు.బంజారాల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బంజారాస్ నాయకులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి, మార్కెటింగ్‌లపై సమీక్ష

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సమన్వయంతో పనిచేసి సాధించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) టి. శ్రీనివాస్ తో కలిసి ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, నాణ్యత, వినియోగదారుల సరఫరా వ్యవస్థ, ప్రస్తుత మార్కెటింగ్ పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. గనుల వారీగా పనితీరు, రవాణా సమన్వయం, యంత్రాల వినియోగ సామర్థ్యంపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయడంతో పాటు వినియోగదారులకు సమయానికి సరఫరా చేయడం ముఖ్యమని స్పష్టం చేశారు. ఉత్పత్తి వ్యయాలను నియంత్రిస్తూ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, భూగర్భ, ఉపరితల గనుల్లో ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం



చేయాలన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ టి. రమణ రావు, ప్రాజెక్ట్ అధికారులు ఏ. వెంకటేశ్వర రెడ్డి, చిప్ప వెంకటేశ్వర్లు, ఏజెంట్లు శ్రీధర్, జి. రవికుమార్, డీజీఎంలు అనిల్ కుమార్, రాజన్న, ఆనంద్ కుమార్, విజయ్ కుమార్, రవీందర్, మల్లయ్య, రమేష్ బాబు, నర్సింగరావు, వెంకటేశ్వర్ రెడ్డి, జక్కా రెడ్డి, గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

# ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాల ఏర్పాటు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత...

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభావిత ప్రాంతాలైన ఎన్టీఆర్, రాంనగర్ వంటి ప్రాంతాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలను వ్యాధుల పట్ల అవగాహణ కల్పిస్తు అవసరమైన వైద్య సేవలను అందిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత అన్నారు. బుధవారం మంచిర్యాలలోని పలు ప్రభావిత ప్రాంతాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను స్వయంగా సందర్శించి వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. గత వారం నుండి ఎన్టీఆర్‌నగర్ పరసిర ప్రాంతాల్లో ర్యాష్‌తో కూడుకున్న జ్వరాలు చిన్నపిల్లల్లో ఎక్కువగా నమోదు అవుతుండటంతో పాత మంచిర్యాల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య కార్యకర్తలు 140 ఇండ్లను సందర్శించి తగు సూచనలు ఇస్తు వైద్య సదుపాయాలను కల్పించారు. ఒకసారి వ్యాధి సోకినచో జీవితాంతం వ్యాధి నిరోధక టీకాలు వేయించుకున్న తల్లికి పుట్టిన పిల్లలకు వ్యాధి సోకదని , కావుల పిల్లలకు విజిల్స్ వ్యాక్సియేషన్లు ఇప్పించాలని ఓకరారు. చలికాలం చివరి వరకు ఎండాకాలం ప్రారంభంలో ఈ వ్యాధి సోకుతుందని ముఖ్యంగా తుంపర్లు, ముక్కు నోటి ద్రావకాల ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించాలని ఆరోగ్య కార్యకర్తలకు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించాలని ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు. ఈ ర్యాష్‌తో కూడిన




జ్వరానికి భయపడే అవసరం లేదని ప్రభుత్వ పరంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉన్నవని కావున ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ముఖ్యంగ్రా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో చిన్నపిల్లలకోసం ప్రత్యేకమైన వ్యాధి నిపుణులతో ఏర్పాటు చేశామని కావున ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని డిఎంఅండ్ హెచ్ఓ కోరారు.ముఖ్యంగా దగ్గు, సర్ధి జ్వరము, కాళ్ళు చేతులు నొప్పులు కీటకజనిత వ్యాధులైన మరేరియా, డెంగ్యూ వచ్చే అవకాశం ఉన్నందున వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారపదార్థాలు, మంచినీటిని తీసుకోవాలని సూచించారు. వైద్యాధికారి డాక్టర్ స్నేహిత, సిహెచ్ఓలు దీక్షిత వెంకటేశ్వర్లు, డిపిహెచ్ఎన్ఆర్ఎస్ పద్మ, మాతా ఆరోగ్య కార్యకర్తలు పద్మ, దివ్య, అంజలి, గౌతమి, జిల్లా మాస్ మీడియా అధికారి బు క్క వెంకటేశ్వర్, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** 202627 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్(రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్) పథకంలో భాగంగా ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసేందుకు నిర్మల్ జిల్లాలోని ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి టి.దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా నిధులు అందుతాయని ఆయన వివరించారు.రెసిడెన్షియల్ పథకంలో ప్రతి విద్యార్థికి ట్యూషన్ ఫీజు,హాస్టల్ వసతి,రెండు జతల దుస్తులు,పాఠ్యపుస్తాకాలు,నోటు పుస్తకాల కోసం రూ.42,000 అందజేస్తారు.అదేవిధంగా,నాన్ రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్ ఫీజుతో పాటు రెండు జతల దుస్తులు,పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాల కోసం రూ.28,000 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు.ఆసక్తి గల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిర్మల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) మొదటి అంతస్తులోని ఎఫ్2 నంబర్ గల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చు,పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 25,2026లోగా సమర్పించాలని అధికారులు సూచించారు.ఇతర వివరాల కోసం 9441853816 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధిపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులకు బుధవారం ఓరియంటేషన్(అవగాహన)శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధికారి(ఎంపీఓ) గోవర్ధన్ హాజరై ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు.గ్రామ పంచాయతీల బలోపేతానికి,పారదర్శకమైన పాలన అందించడానికి ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులు తమ విధులు,బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు.గ్రామాల్లో పారిశుధ్యం,వీధి దీపాలు,తాగునీటి సరఫరా వంటి కనీస సౌక



ర్యాల కల్పనలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని వివరించారు.ఎంపీఓ గోవర్ధన్‌తో పాటు కల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఇతర మండల స్థాయి సిబ్బంది,నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో యూనిఫామ్‌ల పంపిణీ



**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలంలోని చింతగూడ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం–1లో చిన్నారులకు ప్రభుత్వం అందించిన యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుతారి సుమలత ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు దుస్తులు అందజేశారు. అదేవిధంగా గర్భిణులకు పోషకాహారంగా కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాటి శ్రీమత్ పటేల్‌కు అక్షరాభ్యాసం, కస్తూరి వేదానిషికి అన్నప్రాసన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్ అంగన్వాడీ కేంద్రంలోని నిర్వహణ విధానాన్ని పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలందరికీ సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు తాటి అనిత, ఏఎన్ఎం భూక్యా రాజేశ్వరి, ఆశ కార్యకర్త కందుల స్వరూప పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్షలో నవదీప్ నాయక్ ప్రథమ స్థానం



**ప్రజాపక్షం / జన్నారం :** మండల స్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్షలో మురిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రథమ స్థానం సాధించాడు. 8, 9 తరగతుల విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ పోటీల్లో 9వ తరగతికి చెందిన జాదో నవదీప్ నాయక్ ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఇలాంటి ప్రతిభా పరీక్షల్లో విజయం సాధించవచ్చని తెలిపారు. నవదీప్ నాయక్ సాధించిన విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపు ఇతర విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పూదూరి పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నవదీప్ నాయక్‌ను అభినందించారు.

## తెలంగాణా మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ డైరిఆవిష్కరణ

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరుపున అవగాహణ కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ డైరిని బుధవారం మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్.అనిత తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో సంచాలకులు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు వైద్య అందుబాటులో ఉంచడం వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం, సమయపాలన పాటించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాల భర్తీ ప్రైవేటు ఆసుపత్రులు క్లీనికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టును సక్రమంగా భ్రూణ హత్యలపై అవగాహణ కలిగించడం, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అన్నింటిలో జిల్లాను ముందుంటడానికి వైద్యులు, వైద్య సిబ్బంది గెజిటెడ్ ఆఫీసర్లు ముందుండాలని కోరారు. డైరి ఆవిష్కరణ కార్యాలయ సహంచాలకులు విశ్వేశ్వర్‌రెడ్డి, సిహెచ్ఓలు నామ్‌దేవ్ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, లింగారెడ్డి, శ్రీనివాస్, కాంతారావు, పద్మ, సుమన్, జిల్లాలోని గెజిటెడ్ అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## కొండగట్టులో టెండర్లు వాయిదా

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో దుకాణాల నిర్వహణకు అధికారులు బుధవారం టెండర్లు నిర్వహించగా వాయిదా పడ్డాయి. దేవస్థానం పరిధిలో వివిధ రకముల ఈ ప్రోక్యూర్, సీల్డ్, బహిరంగ వేలం నిర్వహించగా షెడ్యూల్ ఖరీదు చేసిన టెండర్ దారులు పాల్గొనక పోవడంతో ఈవో టెండర్లను వాయిదా వేశారు.తదుపరి టెండర్లును నిర్వహించే తేదిలను త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీకాంత రావ్, సూపరిండెంట్ సునీల్, హరిహరనాథ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు



**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యం పేట లో రేణుక ఎల్లమ్మ బోనాల పండగ బుధవారం నిర్వహించారు. ఉదయం దళిత కుటుంబాలకు చెందిన మహిళలు బోనాలతో ,డప్పు చప్పుళ్లతో,నృతాలతో తరలి వెళ్ళి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారం మాదిరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో పాలకవర్గం కీలకపాత్ర



**ప్రజాపక్షం/అంతర్గాం :** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయతీ పాలకవర్గం సమన్వయమే కీలకపాత్ర పోషిస్తుందని పెద్దపల్లి జిల్లా అంతర్గాం ఎంపిడివొ జి.తిరుపతి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల నూతనగా గెలుపొందిన 15 గ్రామాల వార్డుసభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివొ మాట్లాడుతూ, ఎప్పటికపుడూ గ్రామ, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీ చట్టం, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివొ బైరి వేణు మాధవ్, పర్యవేక్షణాధికారి ఎం.కరుణాకర్, శిక్షకులు ఎన్.రాజిరెడ్డి, కె.రమేష్, సాగర్ రావు, ప్రసాద్, మోహన్, పంచాయతీ కార్యర్శులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రధానం



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన సీఎం కప్ నిజామాబాద్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోర్తాడ్ గ్రామ సర్పంచ్ భోగ నిత్యానంద్, మోర్తాడ్ మండల ఎంఈఓ సమ్మిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ విచ్చేసి క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులను అందించారు. బాలుర విభాగంలో మొదటి స్థానంలో మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ జట్టు కైవసం చేసుకోగా, మాక్లూర్ మండలం మామిడిపల్లి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో రెంజల్ మండలం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ రెంజల్ జట్టు ప్రథమ స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానంలో మోర్తాడ్ బాలికల పాఠశాల జట్టు నిలిచింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్యామ్, కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగేష్, వైస్ ప్రెసిడెంట్ రాజేష్, హాకీ నిజామాబాద్ సెక్రెటరీ రమణమూర్తి, భాగ్యశ్రీ, భారతి, గీత, కార్తీక్, ఆనంద్, బాల్ బ్యాడ్మింటన్ సంఘం సభ్యులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందించేందుకు రైతు రిజిస్ట్రీ కీలకం

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రైతు రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయడానికి వ్యవసాయ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రైతు సంక్షేమ పథకాలకు రైతు రిజిస్ట్రీ తప్పనిసరిగా ఉండాలని, అలాగే ప్రభుత్వ పథకాలు సకాలంలో, పారదర్శకంగా రైతులకు అందించేందుకు రైతు రిజిస్ట్రీ ఎంతో కీలకమని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొత్తం 2,46,317 మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు 1,37,346 మంది రైతుల రిజిస్ట్రీ పూర్తి చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.ఇంకా 1,08,971 మంది రైతుల రిజిస్ట్రేషన్లు పెండింగ్లో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా తమ రిజిస్ట్రేషనన్ను పూర్తిచేయాలని ఆయన సూచించారు. పెండింగ్ లో ఉన్న రైతుల రిజిస్ట్రీని త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని మండలాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి రైతు రిజిస్ట్రీ నమోదు పూర్తిచేసుకోవాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ రైతులకు విజ్ఞప్తి చేసారు.

## నెలవంక దర్శనం..నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రపంచవ్యాప్తంగా ముస్లింల అత్యంత పవిత్ర రంజాన్ మాసం నేటి నుంచి ప్రారంభం కానుంది .చంద్రమాన క్యాలెండర్ ప్రకారం బుధవారం షాబాద్ 29 వ రోజు కావడంతో నెలవంక కనిపిస్తుందా లేదా అని ముస్లింలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. భారత్ లో నెలవంక కనిపించకపోయినా...పవిత్ర మక్కా మసీదు నెలకొన్న సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం ఇవ్వడంతో నేటి నుంచి అధికారికంగా రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ముస్లిం మత పెద్దలు ప్రకటించారు.అయితే రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోంది .గతంలో 1995 ఫిబ్రవరి 1తేదీన రంజాన్ మాసం మొదలైంది.అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం .బుధవారం నెలవంక దర్శనంతో గురువారం తెల్లవారుజాము నుండి ముస్లింలు నిష్టతో ఉపవాస (రోజ)దీక్షలు చేపట్టారు .మిషన్ దర్భంగా ముస్లింల సందడి మధ్య మజీద్ లు కొలహలంగా మారాలి.వేకువ జాము సహార్ తో ప్రారంభమైన ఉపవాసం సూర్యస్తమయం అయ్యాక ఇఫ్తార్ తో ముగుస్తుంది.సుమారు 14 గంటలపాటు ఎలాంటి ఆహారం,పండ్లు ,ఫలహారం ,టీ ,శీతల పానీయాలు ,నీరు చివరకు ఉమ్మి కూడా మింగకుండా కఠినంగా పాటించి ఐదు పూటలు నమాజు,చేస్తూ నిత్యం దైవ ప్రార్థనలతో గడుపుతారు. సాయంత్రం వేళలో ఇఫ్తార్ విందుతో ఉపవాసం ముగించి రాత్రి సమయంలో భోజనం తీసుకుంటారు .ఇదే నెలలో పవిత్ర దివ్య ఖురాన్ గ్రంథం అవతరించిందన్న విశ్వాసంతో సాహసం ఓపిక దైవారాధన దాతృత్వం మేళవించిన మాసంగా భావించి ముస్లింలు జకాత్ పేరిట పలు సేవా కార్యక్రమాలు దాన ధర్మాలు చేసి తమ భక్తిని చాటుకుంటారు .నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి నెల చివరి రోజు అనంతరం పవిత్ర రంజాన్ (ఈద్ఉల్ఫితర్ )పండుగను జరుపుకుంటారు.రంజాన్ మాసం నేపథ్యంలో ప్రభుత్వ ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వం పెసులుబాటు కల్పించింది.నెల రోజుల పాటు సాయంత్రం నాలుగు గంటలకే విధులు ము గించుకొని ఇంటికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది.ప్రత్యేకంగా పలు నగరాల్లో సాయంత్రం వేళలో హలీమ్,హరీష్ ప్రత్యేక వంటకాలు మిఠాయిలతో దుకాణాలు ఏర్పాటు చేస్తారు.

## గొల్లగూడెంలో ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/టేక్మాల్ :** టేక్మాల్ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ముత్యాల పోచమ్మ ఆలయ 4వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తడి పోచమ్మ గ్రామ దేవతలకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బోనాల పండుగ ను అంగరంగ వైభవంగా, పోతురాజుల విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామ వాసులు భక్తిశ్రద్ధలతో పాడిపంటలు పిల్ల పాపలు చల్లగా ఉండేలా దీవించమ్మా అంటూ వేడుకున్నారు. వార్షికోత్సవ మహోత్సవానికి హాజరైన ప్రజానీకానికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్, ఉప సర్పంచ్ శంకరయ్య, గొల్లగూడెం వార్డు మెంబర్లు సాదు లింగం, కుర్మ మానెమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప, జిల్లా యువత కార్యదర్శి నాయకోటి భాస్కర్, రాములు కిష్టయ్య శివయ్య బీరప్ప సత్యం కిషన్ సాయిలు మల్లేశం, నవీన్ కుమార్, ఎల్లయ్య అంజయ్య, పాపయ్య, బేతయ్య, గ్రామ పెద్దలు ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రదానం



**ప్రజాపక్షం/మోర్తాడ్:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎఫ్‌టిఎస్‌టీ ఫోరమ్ ఫర్ ఫిసికల్ సైన్స్ టీచర్స్, మోర్తాడ్ వారి ఆధ్వర్యంలో మోర్తాడ్ మండల లెవెల్ టాలెంట్ టెస్ట్ బుధవారం రోజు మోర్తాడ్ ఎంఈఓ సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని, మంచి ప్రతిభను కనబరిచారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి పొందిన వెంకట లీల తేజశ్విని, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ మోర్తాడ్, ద్వితీయ బహుమతి అనన్య జడ్పీహెచ్ఎస్ సుంకేట్, తృతీయ బహుమతి మహన్త్ జడ్పీహెచ్ఎస్ సుంకేట్ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈ నెల 23న జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని ఎంఈఓ సమ్మిరెడ్డి తెలిపారు. ఎఫ్టిఎస్‌టి మండల అధ్యక్షులు మామిడి రవీందర్, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు రవి, ఉప మహేష్, గణేష్, గంగామణి, అన్నపూర్ణ, మధు, రాజేందర్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలి

### బాలమిత్ర ఫౌండేషన్ సభ్యుడు రమేష్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని బాల మిత్ర ఫౌండేషన్ ప్రతినిధి రమేష్ ఆకాంక్షించారు. బాల మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 108విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచే కోరుకున్న లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని నెరవేర్చినప్పుడే మంచి జీవితం, భవిష్యత్తు ఏర్పడుతుందని తెలియచేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు బాలమిత్ర ఫౌండేషన్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలమిత్ర సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఎడపల్లికి విచ్చేయనున్న ఆర్మూర్ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ఎడపల్లి:** మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని పురస్కరించుకొని ఎడపల్లి మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ విగ్రహం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఈ కార్యక్రమానికి నేడు ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎంపీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి విచ్చేయనున్నట్లు ఎడపల్లి గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలకు ఎడపల్లి మండలంలోని బిజెపి కార్యకర్తలు, హిందూ బంధువులు అందరై హాజరై ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అంగన్‌వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం



ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నగరపాలక పరిధి ఒకటొ డివిజన్ పికె రామయ్యకాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సేవలను తల్లులు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఒకటొ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరిత, గుర్రాల మల్లేష్ యాదవ్, గీతారాణిలు పాల్గొన్నారు.